## 3వ రోజు

## మీ కొరకు పరుగెత్తుకుంటూ వచ్చే తండ్రి ప్రేమ

**లేఖన భాగం: లూకా 15:11-24**

**కంఠస్థ వాక్యం: లూకా 15:20**

పేరు: ______________________________

తేదీ: ______________________________

**నేటి ఆహ్వానం:**

మీకంటే ఎక్కువగా ఈ ఉపవాస ప్రార్ధనల కొరకు దేవుడు ఎదురు చూచుచున్నారు. ఎందుకంటే నువ్వు తిరిగి వస్తే నిన్ను పరిగెత్తుకుంటూ వచ్చి ఆహ్వానిద్దామని. దేవుని దగ్గరకు రావడానికి ముందు మీ జీవితాన్ని మీరే సరిదిద్దుకోవాల్సిన అవసరం లేదు. దేవుని దగ్గరకు రండి, మరియు ఆయన కృప మీ జీవితాన్ని పునరుద్ధరించే పనిని ప్రారంభించనివ్వండి.

**1. తండ్రికి దూరంగా సాగిన ప్రయాణం - లూకా 15:11-16**

చిన్న కుమారుడు తన తండ్రి ఆస్తిని కోరుకున్నాడు, కానీ తన తండ్రికి దూరంగా జీవించాలని ఎంచుకున్నాడు. అతని నిర్ణయాలు చివరికి అతన్ని లేమి మరియు శూన్యతలోకి నడిపించాయి.

A. ఇల్లు విడిచి వెళ్ళినప్పుడు చిన్న కుమారుడు ఏమి కోల్పోయాడు?

B. చర్చికి వెళ్తూనే, ఒక వ్యక్తి దేవునికి ఆధ్యాత్మికంగా దూరమయ్యే మార్గాలు ఏమిటి?

**2. తండ్రి దగ్గరకి తిరిగి రావాలని నిర్ణయించుకున్న కుమారుడు- లూకా 15:17- 20**

A. చివరకు తండ్రి దగ్గరకి తిరిగి రావాలని కొడుకు నిర్ణయించుకోవడానికి కారణం ఏమిటి? చిన్న కుమారుని ఆలోచనలో ఏమి మార్పు వచ్చింది?

B. దేవుని వైపు అడుగు వేయడాన్ని నేను వాయిదా వేస్తూ వస్తున్నాను, ఎందుకంటే...

**3. పరుగెత్తుకుంటూ వచ్చిన తండ్రి - లూకా 15:20-24**

A. తండ్రి యొక్క ఆహ్వానం కృపకు నిదర్శనం; అది కుమారుడు తన సొంత ప్రయత్నంతో సంపాదించుకోగలిగే బహుమతి కాదు. పశ్చాత్తాపముతో తిరిగి వచ్చే వారి పట్ల దేవుని హృదయం ఎలా ఉంటుందో ఆ తండ్రి యొక్క అత్యంత ప్రేమతో కూడిన ఆహ్వానాన్ని బట్టి మీకు ఏమి అర్థం అవుతుంది?

B. దేవుడు మిమ్మల్ని కేవలము క్షమిస్తాడని నమ్మడానికి మరియు ఆయన మిమ్మల్ని అత్యంత ప్రేమతో ఆహ్వానిస్తాడని నమ్మడానికి మధ్య ఉన్న తేడా ఏమిటి?

**ఎఫెసీయులకు 2:8-9 * రోమీయులకు 5:8**

**4. ఈ రోజు నేను వేయబోయే ఒక అడుగు మరియు ప్రార్థన**

మిమ్మల్ని దేవునికి దూరముగా ఉంచుతున్న వాటి విషయమై ప్రార్థించండి, వీటిని మీరు ఎవరితోనూ పంచుకోవాల్సిన అవసరము లేదు

**తండ్రీ, వీటి విషయంలో (1, 2, 3...) నేను నీకు దూరంగా ఉంటూ వచ్చాను, ఈ రోజు వీటిని వదిలి నీ వైపుకు పరుగెత్తుతున్నాను, నన్ను ఆహ్వానించడానికి నా వైపు పరుగెత్తుకొని వస్తున్నందుకు నీకు చాల చాల కృతజ్ఞతలు**